జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





23 ఆదివారం, ఆగస్టు 2026 పేజీలు:11




07లో

**పీఎం శ్రీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా సమగ్ర కార్యాచరణ చేపట్టాలి**



# చిన్నమారూర్ లిఫ్ట్‌కు రైతులే యజమానులు..

- రైతుల భాగస్వామ్యంతోనే నిర్వహణ: మంత్రి జూపల్లి
- ఆయా పట్టుకు సంబంధించిన గ్రామాల వారీగా సభ్యుల ఎంపిక.. త్వరలో కమిటీ ప్రకటన
- 10 వేల ఎకరాల ఆయకట్టును 6 వేలకు తగ్గించారు : జూపల్లి
- చిన్నంబావికి రూ.2 కోట్లతో సమావేశ మందిరం
- ఎకరాకు రూ.500 చొప్పున నిధులు సమకూర్చుకోవాలని సూచన
- రూ.79 కోట్లతో రెండు డబుల్ బీటీ రహదారులకు ప్రతిపాదనలు





**చిన్నంబావి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామ శివారులో ఉన్న చిన్నమారూర్ మినీ ఎత్తిపోతల పథకం నిర్వహణను రైతుల భాగస్వామ్యంతో మరింత పటిష్ఠంగా చేపట్టాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రైతులదేనని, రైతులే దానికి యజమానులుగా వ్యవహరించి రక్షణ, నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు.చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ వద్ద శనివారం ఆయకట్టు రైతులు, ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంత్రి మాట్లాడారు.ఇటీవల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ కావడంతో పథకం నిలిచిపోయింది. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో తాను రైతులకు అండగా ఉంటానని, 20 రోజుల్లో పథకాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చానని మంత్రి తెలిపారు.ఇచ్చిన మాట మేరకు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి మోటార్లను స్విచ్ ఆన్ చేసి సుమారు 6 వేల ఎకరాలకు సాగునీటిని విడుదల చేసినట్లు చెప్పారు.

మిగతా 2 లో

# చిన్నమారూర్ లిఫ్ట్‌కు రైతులే యజమానులు..

## - రైతుల భాగస్వామ్యంతోనే నిర్వహణ: మంత్రి జూపల్లి

మొదటిపేజీ తరువాయి

- ఆయా కట్టుకు సంబంధించిన గ్రామాల వారీగా సభ్యుల ఎంపిక.. త్వరలో కమిటీ ప్రకటన
- 10 వేల ఎకరాల ఆయకట్టును 6 వేలకు తగ్గించారు : జూపల్లి
- చిన్నంబావికి రూ.2 కోట్లతో సమావేశ మందిరం
- ఎకరాకు రూ.500 చొప్పున నిధులు సమకూర్చుకోవాలని సూచన
- రూ.79 కోట్లతో రెండు డబుల్ బీటీ రహదారులకు ప్రతిపాదనలు

**చిన్నంబావి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామ శివారులో ఉన్న చిన్నమారూర్ మినీ ఎత్తిపోతల పథకం నిర్వహణను రైతుల భాగస్వామ్యంతో మరింత పటిష్ఠంగా చేపట్టాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకం రైతులదేనని, రైతులే దానికి యజమానులుగా వ్యవహరించి రక్షణ, నిర్వహణ బాధ్యతలు తీసుకోవాలని అన్నారు. చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పంప్‌హౌస్ వద్ద శనివారం ఆయకట్టు రైతులు, ఇరిగేషన్ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఇటీవల లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైరు చోరీ కావడంతో పథకం నిలిచిపోయింది. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్న సమయంలో తాను రైతులకు అండగా ఉంటానని, 20 రోజుల్లో పథకాన్ని పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చానని మంత్రి తెలిపారు. ఇచ్చిన మాట మేరకు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి మోటార్లను స్విచ్ ఆన్ చేసి సుమారు 6 వేల ఎకరాలకు సాగునీటిని విడుదల చేసినట్లు చెప్పారు.

### రైతులే నిర్వహణ బాధ్యత తీసుకోవాలి

ఇకపై ఇలాంటి దొంగతనాలు, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఆయకట్టు రైతులు గ్రామాల వారీగా లిఫ్ట్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని జూపల్లి సూచించారు. లిఫ్ట్ నిర్వహణకు రైతులంతా ఎకరాకు రూ. 500 చొప్పున నిధులు సమకూర్చుకుని, అవసరమైన సమయంలో కమిటీ ఆధ్వర్యంలో అధికారుల సహకారంతో మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు తదితర పరికరాలకు మరమ్మతులు చేయించుకోవాలని చెప్పారు. రైతులు, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే పథకం నిరంతరాయంగా పనిచేసేలా చూడవచ్చన్నారు.

### లిఫ్ట్ సామర్థ్యాన్ని తగ్గించింది గత పాలకులే

తాను 2017లో మంత్రిగా ఉన్న సమయంలో చిన్నమారూర్ లిఫ్ట్‌లో ఒక్కో పంపు 33.3 క్యూసెక్కుల సామర్థ్యంతో ఐదు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోయేవని జూపల్లి గుర్తుచేశారు. అప్పట్లో పంపుల మరమ్మతులకు రూ. 6.47 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అనంతరం 2018లో పాలకులు మారిన తర్వాత ఒక్కో పంపు సామర్థ్యాన్ని 15.6 క్యూసెక్కులకు తగ్గించారని విమర్శించారు. 2017కు ముందు చిన్నమారూర్ లిఫ్ట్ కింద సుమారు 10 వేల ఎకరాల ఆయకట్టు ఉండగా, ఆ తర్వాత దానిని 6 వేల ఎకరాలకు పరిమితం చేశారని వంత్రి ఆరోపించారు. లిఫ్ట్ సామర్థ్యాన్ని పెంచి రైతులకు మరింత సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

### లింక్ కెనాల్ పనులు వేగవంతం

2017లో కేఎల్ఐ నుంచి గోపాల్‌దిన్నె రిజర్వాయర్ వరకు లింక్ కెనాల్ నిర్మాణానికి మంజూరు చేయించినట్లు జూపల్లి తెలిపారు. గత ప్రభుత్వం భూసేకరణకు సంబంధించిన పరిహారం చెల్లించకపోవడంతో పనులు ముందుకు సాగలేదన్నారు. ఇటీవల భూసేకరణలో భాగంగా కొంతమంది రైతులకు పరిహారం చెల్లించామని, ప్రస్తుతం లింక్ కెనాల్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

### కొల్లాపూర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

కృష్ణానది ఒకవైపు, నల్లమల అడవులు మరోవైపు ఉన్న కొల్లాపూర్ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి చెప్పారు. చిన్నమారూర్ ఎత్తిపోతల పథకాన్ని తీసుకురావడంలో అప్పటి ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. 1980 ప్రాంతంలో నెదర్లాండ్స్ విదేశీ పథకం ద్వారా వచ్చిన నిధులను సాగునీటి అవసరాలకు వినియోగించేలా ఆయన కృషి చేశారని తెలిపారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన సమయంలో కొల్లాపూర్ నియోజకవర్గం ఉనికికే ముప్పు ఏర్పడిందని, అప్పట్లో తాను ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గాన్ని కాపాడేందుకు తీవ్రంగా కృషి చేశానని జూపల్లి పేర్కొన్నారు.

### రూ.79 కోట్లతో రెండు రహదారులు

ఈ నెల 24న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చిన్నంబావి మండలానికి రానున్నారని జూపల్లి తెలిపారు. చిన్నంబావి నుంచి గూడెం, బెక్కం, మియాపూర్, వెలగొండ గ్రామపంచాయతీ వరకు డబుల్ బీటీ రహదారి నిర్మాణానికి రూ. 40 కోట్లు, అలాగే చిన్నంబావి నుంచి చెల్లెపాడు వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 39 కోట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. మొత్తం రూ. 79 కోట్లతో రహదారుల అభివృద్ధి చేపట్టనున్నట్లు చెప్పారు. చిన్నంబావి మండలంలో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వీలుగా సుమారు రూ. 2 కోట్లతో సమావేశ మందిరం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎస్ఈ చంద్రశేఖర్, ఇరిగేషన్ డీఈ కవిత, ఏఈ జాషువా, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆదర్శ్‌గౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ బగ్గారి నరసింహా రెడ్డి, వైస్ చైర్మన్ బిళ్లగంటి సాగర్‌రావు, శ్రీలత రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, సర్పంచులు వడ్డేమాన్ బిచ్చన్న, కే. లక్ష్మయ్య, మాజీ ఎంపీటీసీ కే. చంద్రయ్య, భాస్కర్, శంకర్, మాజీ జెడ్పీటీసీ కృష్ణప్రసాద్, చంద్రశేఖర్ యాదవ్, బీచుపల్లి యాదవ్, మాజీ సర్పంచులు కల్వకోల్ ఉషనయ్య, హనుమంతరావు, సుధాకర్ నాయుడు, తేజారెడ్డి, వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# రీసైక్లింగ్ షెడ్డు పనులు వేగవంతం చేయాలి

## - ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన - చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆకస్మిక పర్యటన

**నాగర్ కర్నూల్ ఆగస్టు 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**

ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణలో భాగంగా చౌటపల్లి గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ షెడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి రీసైక్లింగ్ ప్రక్రియను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్ కర్నూలు జిల్లా, అచ్చంపేటనియోజకవర్గంలోని చౌటపల్లి గ్రామంలో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను, ఎస్ఐఆర్ ప్రక్రియ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్మిస్తున్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ షెడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.. పనుల పురోగతిని, ఇప్పటివరకు పూర్తయిన పనులను, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో జాప్యానికి గల కారణాలను తెలుసుకుని, ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పునర్వినియోగ ప్లాస్టిక్ ఆవశ్యకతను గుర్తించి, ప్లాస్టిక్ వ్యర్థాలను సమర్థవంతంగా సేకరించి రీసైక్లింగ్ చేసే విధంగా యూనిట్‌నుఅందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. షెడ్డు నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి, అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసిన వెంటనే రీసైక్లింగ్ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామంలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, రీసైక్లింగ్ వంటి ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు, గ్రామ పారిశుద్ధ్యానికి ఈ యూనిట్ ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరండచౌటపల్లి గ్రామ పరిధిలోని పోలింగ్ కేంద్రాల లో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. 2002 నాటి ఓటరు జాబితాను ప్రస్తుత ఓటరు జాబితాతో అనుసంధానం చేసే క్రమంలో గుర్తించిన మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేస్తున్న ప్రక్రియను, నోటీసుల జారీ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ప్రతి నోటీసు సంబంధిత ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, తమ అర్హతనునిరూపించుకునేందుకు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించడానికి ఓటర్లకు తగిన అవకాశం కల్పించాలనిఆదేశించారు. ఓటర్లు సమర్పించిన ధ్రువపత్రాలను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత నిర్ధారణ అనంతరం వివరాలను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్‌లో భాగంగా బీఎల్‌వోలు నోటీసులు జారీ చేసినప్పుడు సంబంధిత ఓటర్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన అధికారిక ధ్రువపత్రాల్లో తమకు వర్తించే ఆధారాలను సమర్పించేలా అవగాహన కల్పించాలని తెలిపారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు పేరు కూడా అనవసరంగా ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అదే సమయంలో అనర్హమైన లేదా అనుమానాస్పద నమోదులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత ఓటర్లకు తమ వివరణ, ఆధారాలను సమర్పించుకునే అవకాశం కల్పించాలని సూచించారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు సంబంధించి జనరేట్ చేసిన దరఖాస్తులు, నోటీసులు సంబంధిత వ్యక్తులకు చేరేలా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ఓటర్లు ఆధారాలు సమర్పించిన అనంతరం వాటి పరిశీలన, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రక్రియల్లో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించాలని, నోటీసులు అందుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారికి వివరించాలని కలెక్టర్ తెలిపారు. మొత్తం ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో యాదగిరి, ఎంఆర్వో సైదులు, సీఎల్పీఓ వెంకట్ ప్రసాద్, ఎంపిడిఓ అరుంధర్ రావు, ఎంపిఓ నిరంజన్, పీఆర్ఏఈ రమేష్, హౌసింగ్ ఏఈ తరుణ్, ఇతర మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నోటీసుల జారీ,విచారణకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలి

## - తహసీల్దార్ ఝాన్సీ రాణి

## - ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి



**గద్వాల ఆగస్టు 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పారదర్శకంగా,నిబంధనల ప్రకారం,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని మల్దకల్ తహసీల్దార్ ఝాన్సీ రాణి బీఎల్ఓలను ఆదేశించారు.శనివారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్ఓలతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై పలు సూచనలు చేశారు.మ్యాపింగ్ కాని,వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు సంబంధించిన నోటీసులను తప్పనిసరిగా సంబంధిత ఓటర్లకు అందజేయాలని సూచించారు.నోటీసులు అందించిన అనంతరం విచారణకు సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి,నిర్ణీత గడువులోగా విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని తెలిపారు.మండలంలో మొత్తం 1,457 మందికి నోటీసులు అందజేయాల్సి ఉందని,ఓటర్లు తమ వద్ద ఉన్న 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదాన్ని చూపించి మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి,అవసరమైన ధ్రువపత్రాలను స్వీకరించి రికార్డుల్లో నమోదు చేయాలని పేర్కొన్నారు.ఈ నెల 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు హియరింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సంబంధిత బీఎల్ఓలు బాధ్యతగా వ్యవహరించాలని,అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా మ్యాపింగ్ చేసి అప్‌లోడ్ చేయడం ద్వారా వారి ఓటు హక్కు కోల్పోకుండా చూడాలని తహసీల్దార్ సూచించారు.ఈ సమావేశంలో ఏఆర్ఓ, ఎంపీడీవో ఆంజనేయరెడ్డి,బీఎల్‌వోలు,బీఎల్ఏలు,జీపీఓలు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 22: కాంగ్రెస్**

ప్రజా పాలన ప్రభుత్వం లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎ.సంపత్ కుమార్ ఆదేశాలమేరకు.ఎర్రవల్లి మండల పరిధిలోని షేక్ పల్లి,ససానులు గ్రామంలో స్మట్ రేషన్ కార్డుల పంపిణీ.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,జిల్లా నాయకులు తాలూకా నాయకులు మండల నాయకులు గ్రామ సర్పంచ్ గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




# పంటలకు తెగుళ్లు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి:రైతులకు శాస్త్రవేత్తల సూచన

**గద్వాల ఆగస్టు 22(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

వ్యవసాయ శాఖ అధికారులు,శాస్త్రవేత్తల సూచనలు పాటిస్తూ పంటలకు తెగుళ్లు సోకకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం జిల్లా సమన్వయకర్త డా.ఆర్చన సూచించారు.శనివారం వడ్డేపల్లి,రాజోలి మండలాల్లోని వివిధ గ్రామాల్లో రైతులు సాగు చేస్తున్న పంటలను శాస్త్రవేత్తల బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించింది.మొక్కజొన్న,వరి, సాధారణ పత్తి,హెచ్‌డీపీఎస్ పత్తి,మిరప,కంది,చెరకు తదితర పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డా.ఆర్చన మాట్లాడుతూ,నెల రోజుల వయస్సు ఉన్న పత్తి పంటలో తగినంత తేమ,సమతుల్య పోషక యాజమాన్యం పాటించడంతో పాటు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.15 రోజుల నాట్ల దశలో ఉన్న మిరప పంటలో తగినంత తేమ ఉండేలా చూసుకోవాలని,పొలంలో నీరు నిల్వ ఉండకుండా మంచి నీటి పారుదల సౌకర్యం కల్పించాలని తెలిపారు.ఎదుగుదల దశలో ఉన్న కంది పంటను కలుపు లేకుండా ఉంచడంతో పాటు అవసరమైన మేరకు నీటి పారుదల కల్పించాలని సూచించారు.పక్వత ప్రారంభ దశలో ఉన్న చెరకు పంటలో తగినంత తేమ ఉండేలా చూసుకోవాలని,నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఎర్రకుళ్లు తెగులు సోకిన చెరకు మొక్కలను గుర్తించి పొలం నుంచి తొలగించి నాశనం చేయాలని రైతులకు సూచించారు.ఈ క్షేత్ర సందర్శనలో శాస్త్రవేత్తలు శ్రీరామ్,మమత,ఆయా గ్రామాల ఏఈవోలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.





# వృద్ధులకు మెనూ ప్రకారం భోజనం ఇవ్వాలి

## - లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీరామ్ ఆర్య

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 22-ప్రజా జ్యోతి**

రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్ కర్నూల్ ఆధ్వర్యంలో శని వారం న్యాయ సేవాధికార సంస్థ నాగర్ క ర్నూల్ చైర్మన్ మరియు సెక్రెటరీ ఆదేశాల మేరకు కల్వకు ర్తి పట్టణంలోని ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని చీఫ్ లీగల్ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్,శ్రీరామ్ ఆర్య, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. పవనశేష సాయి,అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ వరల్డ్ సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా వృద్ధాశ్రమాన్ని సందర్శించి వృద్ధులతోమాట్లాడి వా రి యోగ క్షేమాలను తెలుసుకుని మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా అని అడిగి వారిచే పాటలు పాడించి వారిని ఉత్సాహపరచడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవితంలో వృద్ధాప్య దశ అనేది చివరి దశ కాబట్టి అందరూ ఆహ్లాదకరంగా,సంతోషంగా ఉండాలన్నారు.వారికి ఏమైనా సహాయం కావాలంటే మా సంస్థ తరఫున సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.ఈ సందర్భంగా వృద్ధులకు బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు,వృద్ధులు పాల్గొన్నారు.తదనంతరం సబ్ జైలు ను లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ మధు సూదన్ రావు, శ్రీరామ్ ఆర్య,పవనశేష సాయి సందర్శించి ఖైదీల తో మాట్లాడుతూ వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు.జైలు పరిసరాలను పరిశీలించి న్యాయవాదిని పెట్టుకునే స్తోమతలేని వారికి మా సంస్థ తరుపున ఉచితంగా న్యాయవాదిని నియ మిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జైల్ అధికారులు,కోర్టు ఉద్యోగులు పాల్గొన్నారు.



# పసికందు మృతి ఘటనపై ఆస్పత్రిలో డీఎంహెచ్ఓ తనిఖీ

## వైద్య రికార్డులు,చికిత్స వివరాల పరిశీలన

**గద్వాల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మూడు నెలల పసికందు మృతి చెందిన ఘటనపై జోగులాంబ గద్వాల జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డా.జె. సంధ్య కిరణ్మయి గద్వాలలోని సౌమ్య చిల్డ్రన్స్ హాస్పిటల్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు.గద్వాల మండలం చేనుగొనిపల్లి గ్రామానికి చెందిన హరీష్,శ్రావణి దంపతుల మూడు నెలల పాప అనారోగ్యంతో సౌమ్య చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతి చెందింది.దీంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేపట్టారు.విషయం తెలుసుకున్న డీఎంహెచ్ఓ ఆస్పత్రిని సందర్శించి వైద్యులు, సిబ్బందిని ఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.పాపకు అందించిన చికిత్స,వైద్య రికార్డులు,ఇతర సంబంధిత వివరాలను పరిశీలించారు. కుటుంబ సభ్యులు చేసిన వైద్యుల నిర్లక్ష్య ఆరోపణలపై పూర్తి వివరాలను సేకరించి, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ తెలిపారు.ఈ తనిఖీలో ప్రోగ్రాం అధికారులు డా.ప్రసూనరాణి,డా.రాజు,ఎస్ఓ తిరుమల్‌రెడ్డి,హెచ్ఏ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ కార్డులను వెంటనే జారీ చేయాలి

## - జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి
## - టీ.డబ్ల్యూ.జే.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి

**నాగర్ కర్నూల్ : ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లాలో జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీలో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే నివారించి,అర్హులైన ప్రతి జర్నలిస్టుకు సకాలంలో అక్రిడిటేషన్ కార్డులను అందించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జేఎఫ్) నాగర్‌కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వెంకట స్వామి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ను కోరారు.ఈ మేరకు శనివారం ఆయన ఓ ప్రకటనద్వారా తెలుపుతూ రాష్ట్రంలోని పలు జిల్లాలలో అక్రిడిటేషన్ కమిటీల ప్రక్రియ పూర్తయి జర్నలిస్టులకు కార్డులు అందుతున్నప్పటికీ నాగర్ కర్నూల్ జిల్లాలో మాత్రం అక్రిడెషన్ ప్రక్రియ ఆలస్యం కావడం పట్ల అనేక మంది జర్నలిస్టులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా లో ఇప్పటికే రెండోసారి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగినప్పటికీ, కొంతమందికి మాత్రమే కార్డులు అందాయని, ఇంకా అనేక మంది జర్నలిస్టులు ఎదురుచూడాల్సి రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు.అక్రిడిటేషన్ కార్డుల కోసం నెలల తరబడి ఎదురుచూసే పరిస్థితి నెలకొనడంతో జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వానికి -ప్రజలకు జర్నలిస్టులు వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నప్పటికీ,వారి సమస్యల పరిష్కారంలో మాత్రం ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని, పెండింగ్‌లో ఉన్న అక్రిడేషన్ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన జర్నలిస్టులందరికీ కార్డులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా అక్రిడేషన్ కలిగిన ప్రతి



జర్నలిస్టుకు ఇంటి స్థలం కల్పించి,జర్నలిస్టుల పిల్లలకు అన్నీ ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందేలా చర్యలు తీసుకోవాలని,కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు.అనంతరం జర్నలిస్టుల సమస్యలపై స్పందించిన జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అక్రెడేషన్ కార్డులపట్ల వెంటనే చర్య తీసుకోవాలని డీ.పీ.ఆర్.ఓ ను ఆదేశించారు. .

# దళిత జర్నలిస్టుపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -దళిత జర్నలిస్టుల ఫోరంవ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్

**గద్వాల (ప్రజా జ్యోతి) ఆగస్టు 22:**



దళిత జర్నలిస్టు పుల్లా రవీందర్‌పై దాడికి పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు కాశపోగు జాన్ డిమాండ్ చేశారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలానికి చెందిన రవీందర్ ప్రముఖ ఆర్.బి. న్యూస్ సంస్థలో జర్నలిస్టుగా పనిచేస్తున్నారని తెలిపారు.స్థానికంగా జరుగుతున్న అక్రమాలపై వార్త ప్రచురించిన నేపథ్యంలో కొందరు వ్యక్తులు అర్ధరాత్రి ఆయన నివాసానికి వెళ్లి దాడి చేశారని ఆరోపించారు.ఈ ఘటనలో రవీందర్‌తో పాటు ఆయన భార్యపై కూడా దాడి చేసి కులం పేరుతో దూషించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.ఈ ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కాశపోగు జాన్ డిమాండ్ చేశారు.జర్నలిస్టులపై దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

# సేవ్ టెక్నికల్ కోర్స్.. సేవ్ పాలిటెక్నిక్.. జీవో నంబర్ 97 రద్దు చేయాలి

## - కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఐక్య విద్యార్థి సంఘాలు

**మహబూబ్‌నగర్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసేలా ఉన్న జీవో నంబర్ 97తో పాటు శక్తి స్కీమ్‌ను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ స్టూడెంట్ రెవల్యూషన్ జాయింట్ యాక్షన్ కమిటీ వ్యవస్థాపకులు, ప్రోగ్రెసివ్ యూనివర్సిటీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పోలే నరేందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పోలే నరేందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం శక్తి స్కీమ్ పేరుతో విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. పాలిటెక్నిక్ విద్యను గతంలో కొనసాగిన విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు లాటరల్ ఎంట్రీ విధానం ద్వారా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశించే అవకాశం ఉందని తెలిపారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా ప్రాక్టికల్, థియరీ రంగాల్లో సమగ్ర నైపుణ్యం పెంపొందడంతో విద్యార్థులకు మెరుగైన ఉపాధి, ఉన్నత విద్యా అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థలను స్కిల్ యూనివర్సిటీ పేరుతో కేవలం కార్మిక శిక్షణకు పరిమితం చేసే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం జీవో నంబర్ 97, శక్తి స్కీమ్‌పై పునరాలోచించి వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం రాజు, పాలమూరు యూనివర్సిటీ స్వేరో అధ్యక్షులు పవన్ కుమార్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఉదయ్ కుమార్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు నరేందర్, ముస్లిం స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు ప్రదీప్, బహుజన్ స్టూడెంట్స్ ఫెడరేషన్ నాయకులు వినయ్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన విద్యార్థులకు సక్రమంగా అందజేయాలి: ఎంఈఓ జీ.సురేష్

## - ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత షూల పంపిణీ

**గద్వాల ఆగస్టు 22 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత షూలను ఆయా పాఠశాలలకు పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు.విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అందిస్తున్న షూలను సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్వీకరించి, పాఠశాలలో చదువుతున్న అర్హులైన విద్యార్థులకు సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.షూల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసేందుకు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు సహకరించాలని ఎంఈఓ సూచించారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న జర్నలిస్టులు

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

మండల పరిధిలోని మునిగొండ ఆంజనేయులు కుమార్తె వివాహ వేడుకల్లో వీపనగండ్ల జర్నలిస్టులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా వధూవరులకు  శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు బాలస్వామి రవీందర్ శివశంకర్ నాగరాజు రఘు తదితరులు పాల్గొన్నారు



# పాముకాటుకు గురైన విద్యార్థి కుటుంబానికి రెడ్‌క్రాస్ సొసైటీ ఆర్థిక సహాయం

నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)

నారాయణపేట మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి 06-07-2026న పాముకాటుకు గురై మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నిరుపేద కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు సి. హెచ్. ప్రియాంక, ఐఏఎస్ ఆదేశాల మేరకు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. విద్యార్థి కుటుంబంలోని జీవించి ఉన్న ఇద్దరు సోదరులైన 5వ తరగతి, 2వ తరగతి చదువుతున్న చిన్నారుల పేరిట ఎస్‌బీఐలో ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున రెండు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను ఏర్పాటు చేశారు.  ఈ బాండ్లను విద్యార్థుల తల్లిదండ్రులు పిచ్చిగుంట్ల గురునాథ్ దంపతులకు శనివారం జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. హెచ్. ప్రియాంక మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులను అభినందించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందించడంలో రెడ్‌క్రాస్ సొసైటీ ముందుండాలని సూచించారు. అనంతరం జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యత్వ నమోదు, జిల్లా బాడీ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కొట్టం సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ సరఫ్ నాగరాజ్, కోశాధికారి డాక్టర్ మదన్‌మోహన్ రెడ్డి, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు ఆత్మారం ఎడ్కే, ప్యాట్రన్ శ్రీ హరినారాయణ భట్టాడ్, ˉ=జ/జీ=జ కోఆర్డినేటర్లు జొన్నల సుభాష్, నందుపాటిల్, సభ్యులు శ్రీనివాస్ లాహోటి, యూసుఫ్ తాజ్ తదితరులు పాల్గొన్నారు.



# చిన్న సన్న కారు మహిళా రైతులను సంఘాల్లో చేర్పించాలి

వీపనగండ్ల  ప్రజా జ్యోతి రిపోర్టర్

. చిన్న సన్న కారు మహిళా రైతులందరినీ మహిళ రైతు ఉత్పత్తిదారుల సంఘాల్లో చేర్పించాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్య ప్రతినిధులు సూచించారు మండల పరిధిలోని శనివారం రోజు మహిళా సమైక్య భవనంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణలో అధికారులు సుధాకర్, రవీందర్,శిరీష ఏటీఎం మద్దిలేటి దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 15 మంది మహిళ రైతులతో ఒక సంఘం ఏర్పాటు చేసి ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు సభ్యులు పొదుపు చేసిన మొత్తానికి అనుగుణంగా ప్రభుత్వ సహాయం లభిస్తుందని వ్యవసాయ పనిముట్లు ఎరువులు విత్తనాలు తదితరాలను తక్కువ ధరలకే పొందడంతో పాటు వివిధ సబ్సిడీలు అందుతాయని తెలిపారు మండలంలో 1500 మంది మహిళా రైతులను సంఘాలలో చేర్పించడమే లక్ష్యంగా నిర్ణయించారు మామిడి వ్యాపారం ద్వారా రైతులకు మేలు చేసినందుకు సీఈవో ప్రవీణ్ ను అభినందించారు ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య అధ్యక్షురాలు ఎత్తం చిట్టెమ్మ వివోఏలు సీసీలు మహిళా సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# వర్షాల కోసం బోరు గుండయ్యకు రైతులు ప్రత్యేక పూజలు

వీపనగండ్ల ప్రజా జ్యోతి రిపోర్టర్.

వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు పుష్కలంగా పండాలని, రైతులు పాడిపంటలతో సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటూ మండలంలోని గ్రామస్తులు బోరు గుండయ్య స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి బెల్లంతో తయారు చేసిన పాయసాన్ని భక్తిశ్రద్ధలతో వరదలుగా పోసి మొక్కులు తీర్చుకున్నారు. సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా లభించాలని గ్రామస్తులు స్వామివారిని వేడుకున్నారు. రైతులు వేసిన పంటలు ఏలాంటి ప్రకృతి విపత్తులకు గురికాకుండా మంచి దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు. పాడి పశువులు ఆరోగ్యంగా ఉండి గ్రామంలో సుఖసంతోషాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా బోరు గుండయ్య స్వామివారి వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పాయసాన్ని భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.





# పీఎం శ్రీ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించేలా సమగ్ర కార్యాచరణ చేపట్టాలి

మొదటిపేజీ తరువాయి

- నెలవారీగా పాఠశాలల ఉత్తమ కార్యక్రమాల ప్రదర్శన.
- విద్యార్థుల భద్రత, సైబర్ సేఫ్టీ, ఆర్థిక అక్షరాస్యతపై ప్రత్యేక దృష్టి.
- పదిలో 100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం.
- జిల్లా కలెక్టర్ ప్రియాంక.






**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

పీఎం శ్రీ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచడంతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారులను, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆదేశించారు.ప్రతి పాఠశాల ప్రతి నెల తాము చేపట్టిన ఉత్తమ కార్యక్రమాలు, వాటి ద్వారా సాధించిన ఫలితాలు, విద్యార్థుల్లో వచ్చిన మార్పులు, తదుపరి నెలలో చేపట్టనున్న కార్యక్రమాలతో కూడిన ప్రెజెంటేషన్‌ను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నెలవారీ సమీక్ష సమావేశాల్లో ప్రతి పాఠశాల నుంచి ప్రతినిధులు తమ కార్యక్రమాలను ఇతర పాఠశాలలతో పంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లాలోని 19 పీఎం శ్రీ పాఠశాలల హెచ్ ఎం లతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో బాలికలకు సేఫ్ టచ్అన్‌సేఫ్ టచ్పై వచ్చే వారంలోనే ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అవసరమైతే సంబంధిత రంగంలో నిపుణులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ప్రదర్శనాత్మకంగా అవగాహన కల్పించాలన్నారు.విద్యార్థులను తరగతుల వారీగా సమూహాలుగా విభజించి, వారికి అవసరమైన భద్రతా అంశాలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు.విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే పొదుపు అలవాటును పెంపొందించేందుకు పిగ్గీ బ్యాంక్ కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. డబ్బు విలువ, పొదుపు, ఆర్థిక నిర్వహణ వంటి అంశాలపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించాలని తెలిపారు.తదుపరి సమీక్షలో ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఏం బోధించారు, వారు ఎంతవరకు అర్థం చేసుకున్నారు, వారి ప్రవర్తనలో ఎలాంటి మార్పు వచ్చింది, ఇకపై ఏం చేయబోతున్నారు అనే అంశాలను ప్రెజెంటేషన్‌లో చూపించాలని సూచించారు.చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీపై అవగాహనఅక్టోబర్‌నవంబర్ నెలల్లో చట్ట విజ్ఞానం, సైబర్ సేఫ్టీ, స్వీయ రక్షణ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని సూచించారు.స్థానిక పోలీస్ శాఖ, సైబర్ వింగ్ అధికారులతో సమన్వయం చేసుకుని విద్యార్థులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, సంబంధిత చట్టాలు, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని తెలిపారు.అవసరమైన చోట స్థానిక ఎస్ఐలు, సైబర్ నిపుణులను పాఠశాలలకు ఆహ్వానించి ప్రత్యక్ష అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## నిధులను సద్వినియోగం చేయాలి

పీఎం శ్రీ పాఠశాలలకు ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ గ్రాంట్లను అత్యంత జవాబుదారీతనం, పారదర్శకతతో, విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేయాలని సూచించారు.గ్రీనరీ, పాఠశాలల సుందరీకరణ, క్లబ్బుల ఏర్పాటు, విద్యార్థుల కార్యకలాపాలు, లైబ్రరీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తదితర కార్యక్రమాలకు అందుబాటులో ఉన్న నిధులను సక్రమంగా వినియోగించాలన్నారు.నిధులు ఖర్చు చేయడం మాత్రమే కాకుండా, వాటి ద్వారా పాఠశాలలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టారు, విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం కలిగింది, ఎలాంటి ఫలితాలు సాధించారు అనే విషయాలను ప్రతి నెల నివేదికలో పొందుపరచాలని సూచించారు.

## 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పీఎం శ్రీ పాఠశాలలు ఈ విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఈ విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థుల సామర్థ్యాన్ని బేస్‌లైన్ సర్వే ఆధారంగా గుర్తించి, వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రిమీడియల్ తరగతులు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి స్థాయిని గుర్తించి విద్యార్థి వారీగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.విజువల్ లెర్నింగ్, ఎస్ ఎల్ ఎంలు, ప్రయోగాత్మక బోధన వంటి ఆధునిక పద్ధతులను ఉపయోగించి విద్యార్థులకు పాఠ్యాంశాలను సులభంగా అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. ప్రతిభావంతులైన విద్యార్థులను కూడా గుర్తించి వారి సామర్థ్యాన్ని మరింత పెంచేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు.

## ప్రతి కార్యక్రమానికి డాక్యుమెంటేషన్ తప్పనిసరి

పాఠశాలల్లో చేపట్టే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, హాజరు వివరాలు, రిజిస్టర్లు, ఫిర్యాదు పట్టికలు, సమావేశాల వివరాలు, కార్యక్రమ నివేదికలు వంటి డాక్యుమెంటేషన్‌ను సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి నెల పాఠశాల స్థాయి నుంచి మండల/జిల్లా స్థాయికి నివేదికలు సమర్పించేలా వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆయా పాఠశాలల్లో అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు విజయవంతమైతే వాటిని ఇతర పాఠశాలలకు కూడా విస్తరించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రతి పాఠశాల తన కార్యక్రమాలను ఒకదానితో ఒకటి పోటీగా కాకుండా ఉత్తమ పద్ధతులను పరస్పరం పంచుకునే విధంగా పనిచేయాలని సూచించారు.ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసి పీఎం శ్రీ పాఠశాలలు జిల్లాలో ఆదర్శ పాఠశాలలుగా నిలిచేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. తదుపరి సమావేశానికి కార్యాచరణ నివేదికతదుపరి సమీక్ష సమావేశంలో ఈ నెలలో చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన ఫలితాలు, ఎదురైన సమస్యలు, పెండింగ్ అంశాలు, తదుపరి నెలలో చేపట్టనున్న కార్యక్రమాలపై స్పష్టమైన ప్రెజెంటేషన్ ఇవ్వాలని సూచించారు.అలాగే అవసరమైన చోట విద్యాశాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకునేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. పీఎం శ్రీ పాఠశాలలు విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థుల భద్రత, నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ఆర్థిక అవగాహన, సాంకేతిక పరిజ్ఞానం వంటి అన్ని రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దే ఆదర్శ విద్యాసంస్థలుగా అభివృద్ధి చెందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి గోవింద రాజులు, ఏ ఎం వో విద్యా సాగర్, గురుకుల పాఠశాలలు/కళాశాలల జిల్లా సమన్వయకర్త నాగ మణిమాల, ఎంఈవో లు, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు పాల్గొన్నారు.

# ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించాలి: జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ IPS












**- కష్టపడి బాగా పని చేయాలి: ఎస్పీ**

**...ప్రతి ఒక్కరు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండాలి.**

**... వార్షిక తనిఖీలో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.**

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 22**

**( ప్రజా జ్యోతి)**

నారాయణపేట: వార్షిక తనిఖీల్లో భాగంగా నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఖూూ శనివారం సమగ్రంగా తనిఖీ చేశారు. ముందుగా పోలీస్ సిబ్బంది పరేడ్‌ను నిర్వహించి వారి టర్న్అవుట్‌ను ఎస్పీ పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో పరిశుభ్రతను పాటించాలని, ప్రహరీ చుట్టూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రతి వ్యక్తికి రిసెప్షన్ వద్ద తగిన విధంగా స్పందించి, ఫిర్యాదులను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు ఫిర్యాదుదారులకు రసీదు అందించాలని ఆదేశించారు. స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ, పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న పండుగలను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణ కొరకు పూూ'ం ప్రతి గ్రామంలో పర్యటిస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించి కచ్చితంగా కనీసం 04 కెమెరాల ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ ఖూూ మాట్లాడుతూ... ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా జజుచీా 2.0, వ-ఖుఎంప్త్రఖు, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని ఆదేశించారు. డ్రగ్స్, గంజాయి, సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు. మహిళలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా సేవలందించాలని ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్పీ డాక్టర్ వినీత్ ఖూూ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఐజ=దీ డీఎస్పీ మహేష్, సీఐ శివశంకర్, ఎస్ఐ సతీష్ రెడ్డి, వాదీ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి, జజూ ఎస్ఐ విజయ్ భాస్కర్, ఎస్ఐ-2 మన్యం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు

## - జీజీహెచ్‌లో రూ.32 లక్షలతో ఆధునిక వైద్య పరికరాలు ప్రారంభం

## : కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

**మహబూబ్‌నగర్, ఆగస్టు 22 ( ప్రజా జ్యోతి బ్యూరో ):**

ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద, సామాన్య ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)లో సుమారు రూ.32 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఆధునిక వైద్య పరికరాలను శనివారం ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. గైనకాలజీ విభాగంలో అల్ట్రాసౌండ్ స్కానర్, నాలుగు డబుల్ సర్ఫేస్ ఫోటోథెరపీ యంత్రాలను ప్రారంభించిన అనంతరం ఆర్థోపెడిక్ విభాగంలో సి-ఆర్మ్ ఆర్థోపెడిక్ ఆపరేషన్ యంత్రం, సర్జికల్ డ్రిల్‌తో పాటు మొత్తం ఏడు రకాల ఆధునిక వైద్య పరికరాలను ప్రారంభించారు. విర్కో పెట్రో కెమికల్స్ కంపెనీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో ఈ పరికరాలను సమకూర్చినట్లు అధికారులు తెలిపారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే క్యాజువాలిటీ వార్డును సందర్శించి రోగులకు పండ్లు పంపిణీ చేశారు.





**ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష:**

జీజీహెచ్ సమావేశ మందిరంలో నిర్వహించిన హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతులు, వైద్య పరికరాలు, సిబ్బంది కొరత తదితర అంశాలపై కలెక్టర్, ఎమ్మెల్యే సమీక్షించారు. గత సమావేశంలో గుర్తించిన సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ నిధులతో అవసరమైన పరికరాలు, మౌలిక వసతులు సమకూర్చుకునేందుకు అవసరమైన జాబితాను సిద్ధం చేసి రెండు రోజుల్లో ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు.ఆసుపత్రి అంతర్గత రహదారుల మరమ్మతులు, ట్రాలీలు, వీల్‌చైర్లు, లేబర్ టేబుళ్లు, కార్యాలయ ఫర్నిచర్, కంప్యూటర్ సిస్టమ్స్ తదితర అవసరాలపై ఆమె సమీక్షించారు. ఎమర్జెన్సీ వార్డులో 24 గంటలూ ల్యాబొరేటరీ, ఫార్మసీ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆసుపత్రి ప్రాంగణంలో హైమాస్ట్, సోలార్ లైట్లు ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మించిన 16 రెస్ట్‌రూమ్‌లను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, ఐసీయూలో అవసరమైన కార్డియాక్ మానిటర్లను తక్షణమే ఏర్పాటు చేయాలని సూచించారు.

**సిబ్బంది కొరతపై దృష్టి:**

ఆసుపత్రిలో సిబ్బంది కొరతపై కూడా కలెక్టర్ సమీక్షించారు. మంజూరైన పోస్టులు, ఖాళీ పోస్టుల వివరాలను సమర్పించాలని, అవసరమైన సిబ్బందిని ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా త్వరగా నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో ప్రొఫెసర్ల కొరత ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని కొత్త ఆసుపత్రుల్లో ముగ్గురు చొప్పున ప్రొఫెసర్లు ఉండగా, మహబూబ్‌నగర్ జిల్లా ఆసుపత్రిలో ప్రస్తుతం ఒక్క ప్రొఫెసర్ మాత్రమే ఉన్నట్లు వివరించారు.

జీజీహెచ్‌కు ప్రతిరోజూ సుమారు 2,000 మంది ఔట్‌పేషెంట్లు వస్తుండగా, రోజుకు 20 నుంచి 30 వరకు ప్రసవాలు, సుమారు 150 మంది ఇన్‌పేషెంట్లు ఉంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. ఈ సమావేశంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. శ్రీనివాసులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగా అజ్మీరా, హాస్పిటల్ డెవలప్‌మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేందర్, డాక్టర్ సామ్యుల్, సాదుల్లా, కార్పొరేటర్ సల్మాన్, ఉమర్ కొత్వాల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దరఖాస్తులపై సమీక్ష నిర్వహించిన మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కె. స్వేత సత్య యాదవ్

**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

ఈరోజు నారాయణపేట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి కె. స్వేత సత్య యాదవ్ గారు పెన్షన్ దరఖాస్తులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇప్పటివరకు 588 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు, మరో 126 దరఖాస్తులను అప్‌లోడ్ చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెన్షన్ దరఖాస్తులకు ఆగస్టు 31 చివరి తేదీ కావున, నారాయణపేట పట్టణంలోని అర్హులైన పౌరులందరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ గారు, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.





# మక్తల్- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను పరిశీలించిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కమిటీలు





**నారాయణపేట ప్రతినిధి ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

ప్రజా పోరాటాల పలితంగా మంజూరైన మక్తల్ -నారాయణ పేట్- కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులను నారాయణపేట జిల్లా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఆ×ఖఖా) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈరోజు పరిశీలించడమైనది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు ఎం కృష్ణ, పార్టీ జిల్లా కార్యదర్శి అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఆ×ఖఖా)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి రాము, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భగవంతుడి యాదగిరి మాట్లాడుతూ ప్రజా పోరాటాల ఫలితంగా మంజూరైన ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపేట జిల్లా తో పాటు వికారాబాద్ జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు ఒక మేరకు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకాన్ని విస్తరించి వెనుకబడిన నారాయణపేట జిల్లా రైతాంగానికి శాశ్వత సాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ పథకానికి సంబంధించిన ప్రధానమైన మూడు లిఫ్టు పనులు, పైప్ లైన్ పనులు ముఖ్యమంత్రి అనుయాయులైన వారి కంపెనీలకి పనులు ఇచ్చారు కాబట్టి వేగవంతంగా నాణ్యత ప్రమాణాలతో నిర్ణీత సమయంలో సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. భూ నిర్వాసితులకు ఉట్కూరు, పేరపల్ల జయమ్మచెరువు, ఖాన్ కుర్తి రిజర్వాయర్ల ముంపు రైతులకు పరిహారం అందించాలని అన్నారు. ఈ పథకం ప్రారంభ దశ మొదటి లిఫ్టు భూత్పూర్ రిజర్వాయర్ నుండి కాట్రేపల్లి లిఫ్ట్, రెండవది బాపూరం లిఫ్ట్, మూడవది పేరపల లిఫ్టు తోపాటు కాన్కూర్తి రిజర్వాయర్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రెండు డివిజన్ కార్యదర్శిలు సలీం, కాశీనాథ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జి కృష్ణయ్య, చెన్నప్ప, చెన్నారెడ్డి సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, బి నారాయణ, పార్టీ జిల్లా నాయకులు జయలక్ష్మి, రామకృష్ణ, బి నరసింహ, ఆనంద్ బాలకృష్ణ ఏ రాములు చంద్రాములు అంజి తదితరులు పాల్గొన్నారు

# ఓబీసీ వర్గాల్లో బీజేపీ బలోపేతమే లక్ష్యం

**- ఓబీసీ మోర్చా నూతన జిల్లా కమిటీ ఏర్పాటు**

**- క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు కృషి చేయాలి: జిల్లా అధ్యక్షుడు నారాయణ**

**వనపర్తి, ఆగస్టు 22 (ప్రజాజ్యోతి):**

గ్రామాల్లోని వివిధ వర్గాల ప్రజలు, కుల సంఘాల నాయకులను కలుస్తూ బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ పిలుపునిచ్చారు. శనివారం వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా నూతన జిల్లా కమిటీని ప్రకటించారు. నూతన కమిటీ సభ్యులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ, జిల్లా కోర్ కమిటీ సభ్యులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా డి.నారాయణ, కొమ్ము శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లోని వివిధ వర్గాల ప్రజలు, కుల సంఘాల నాయకులను కలుస్తూ బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు, మధ్యతరగతి ప్రజలకు ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. ఓబీసీ వర్గానికి చెందిన నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆ వర్గాల సంక్షేమానికి అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని నాయకులు పేర్కొన్నారు. జాతీయ ఓబీసీ కమిషన్‌కు రాజ్యాంగబద్ధ హోదా కల్పించడం, కేంద్ర మంత్రివర్గంలో ఓబీసీలకు ప్రాతినిధ్యం కల్పించడం వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. భవిష్యత్తులో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతన కమిటీ: ఉపాధ్యక్షులుగా పరమేశ్వర్, ఉండేకోటి అంజనేయులు, జె.పవన్, బోయ విష్ణు, మొదల వినోద్ సాగర్; ప్రధాన కార్యదర్శులుగా ఆర్.నరసింహులు నాయుడు, నాలవోతుల రవి, సిరియాల శ్రీనివాసులు; కార్యదర్శులుగా ధర్మన్న, రాంచందర్, మధు నాయుడు, వి.వెంకటేష్, కావలి శ్రీశైలం; కోశాధికారిగా చిలుక చెన్నయ్య సాగర్, జిల్లా అధికార ప్రతినిధిగా సురేష్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్‌గా మందీ రామకృష్ణ యాదవ్ నియమితులయ్యారు. జిల్లా కార్యవర్గ సభ్యులుగా చంద్రయ్య, ఎల్లస్వామి యాదవ్, కె.శ్రీశైలం యాదవ్, వెంకటేష్ యాదవ్, కె.మహేష్ గౌడ్, జానంపేట అంజనేయులు తదితరులకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు సబి రెడ్డి, వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.శ్రీశైలం, ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, ఉపాధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, కోశాధికారి బండారు కుమారస్వామి, అధికార ప్రతినిధి నక్క మహేష్, ఐటీ సెల్ కన్వీనర్ అంజి యాదవ్, యువమోర్చా అధ్యక్షుడు అరవింద్, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు అండగా షీ టీమ్ - ఏఎస్సై విజయలక్ష్మి

**నాగర్ కర్నూల్ : ఆగస్ట్ 22 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శనివారం షీటీం మరియు భరోసా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ స దస్సులో షీ- టీం ఇంచార్జ్ విజయలక్ష్మి మాట్లాడుతు ప్రస్తుతం సమాజంలో మహిళలపై అగాయిత్యాలు ఎక్కువయ్యాయని,పోకిరిలా చేష్టలు,ఆన్లైన్ మోసాలు,నమ్మించి మోసం చేయడం ఇలా చాల రకాలుగా మహిళ లు,ఆడ పిల్లలు మోసపోతున్నారని ఇలాంటి సమస్యలు ఏమున్నా సరే మీరు వెంటనే షీ-టీం నెం: 8712657676 కు కాల్ చేసి కంప్లైంట్ ఇవ్వాలన్నారు.బస్టాండ్లు,రద్దీ ప్రదేశాలు, మార్కెట్లలో షీ-టీం డేగ కళ్ళతో చూస్తుందని ఆకాతయుల ఆట కట్ చేస్తుందని,ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని అన్నారు.షీ-టీం తో పాటు భరోసా కలిసి పని చేస్తుందని పోక్ సో, రేప్ అక్ట్ గురుంచి భరోసా పనిచేస్తూ బాధితులకు కౌన్సిలింగ్,మెడికల్, లీగల్ సపోర్ట్ అందిస్తూ బాధితులకు అండగా ఉంటుందని భరోసా కొ-ఆర్డినేటర్ శ్రీలత అన్నారు.ఈ కార్యక్రమంలో కళాజాత బృందం భాస్కర్ టీం, షీ - టీం బృందం వెంకటయ్య,కళాశాల ప్రిన్సిపాల్ అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సేవ లో - చౌదర్పల్లి సర్పంచ్

## అభినందిస్తున్న పలువురు మండల నాయకులు. విద్యార్థుల తల్లి దండ్రులు

**మహమ్మాదాబాద్ ఆగష్టు 22(ప్రజా జ్యోతి)**

మహమ్మదాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల ల్లో చదివే విద్యార్థుల సౌకర్యార్థం సర్పంచ్అనుషా సతీష్ రెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీ కారం చుట్టారు.విద్యార్థులకు భోజన సమయం లో ఉపయోగ పడేలా ప్లేట్లని అందజేశారు. మొదట గా తమ సొంతం గ్రామం చౌదర్పల్లి లో ప్లేట్ల ప్రారంభించిన సర్పంచ్ శనివారం చౌదర్పల్లి పెద్ద తండా ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు ప్లేట్ లని అంద జేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోవద్దానే ఉద్యేశం తో ప్లేట్లు అందజేస్తున్నామన్నారు.ప్రభుత్వ పాఠశాల ల్లో మౌలిక వసతుల అభివృద్ధికి భవిష్యత్తు బలో తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సర్పంచ్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రస్తుత గ్రామాల్లో ఉన్న నాయకులకు ఆదర్శమని, వారు చేపట్టే ప్రతి సేవా కార్యక్రమం లో భాగ స్వాములమౌతామని చౌదర్పల్లి పెద్ద తండా సర్పంచ్ రాకేష్ అన్నారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి ప్రభుత్వ పాఠశాల లకు ప్లేట్లు అందించడం పట్ల మండలం లోని సర్పంచ్ పట్ల అభినందనలు వెలువెత్తు తున్నాయి.ఈ కార్యక్రమం లో పెద్ద తండా సర్పంచ్ రాకేష్ తో పాటు వార్డ్ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిఖార్జున, ప్రభుత్వ అధికారుల తో పాటు ఆనంద్ యాదయ్య, రఘు, కృష్ణ య్య, సంతోష్, లాలయ్య తదితరులు న్నారు.



# శిథిలావస్థలో వాటర్ ట్యాంక్.. అధికారుల పరిశీలన

## - మంత్రి జూపల్లి ఆదేశాలతో వాటర్ ట్యాంక్ పరిశీలన

**చిన్నంబావి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయిపల్లి గ్రామంలో ఎస్సీ కాలనీకి ఆనుకుని ఉన్న సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించిన మంచినీటి వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు శనివారం పరిశీలించారు. ట్యాంక్ పరిస్థితిని గ్రామ సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్‌గౌడ్, ఉపసర్పంచ్ మాధవి మాధవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి తదితరులు మంత్రి జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై మంత్రి తక్షణమే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించడంతో ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని ట్యాంక్‌ను పరిశీలించారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి శంకర్ ఆధ్వర్యంలో సాంకేతిక పరికరాలతో క్యూసీ పరీక్షలు నిర్వహించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో వాటర్ ట్యాంక్ నిర్మాణానికి త్వరగా మంజూరు వచ్చేలా కృషి చేయాలని సర్పంచ్ అధికారులను కోరారు.గ్రామ సమస్యలపై సర్పంచ్ తక్షణమే స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జైపాల్‌రెడ్డి, సర్పంచ్ మాదగౌని కవిత ప్రభంజన్‌గౌడ్, ఉపసర్పంచ్ మాధవి మాధవరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు దర్గయ్య, మహేశ్వరమ్మ, సత్యరెడ్డి, పావని, కవీందర్‌గౌడ్, అల్లెన్నగౌడ్, గ్రామ పెద్దలు, యువ నాయకులు వెంకటేష్, శ్యామ్, తారాచంద్‌గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.





# తగరం సుంకులమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పీటీసీ

**చిన్నంబావి, ఆగస్టు 22 (ప్రజా జ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలోని కొప్పునూరు గ్రామంలోఅనారోగ్యంతో బాధపడుతూ తగరం జమ్మన్న భార్య సుంకులమ్మ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల మాజీ జెడ్పీటీసీ కేశిరెడ్డి వెంకట్రావమ్మ చిన్నారెడ్డి ఆమె కుటుంబాన్ని పరామర్శించారు.సుంకులమ్మ కుమారుడు తగరం మద్దిలేటిని ఓదార్చి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని, భవిష్యత్తులో అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మద్దిలేటి కుటుంబానికి రూ.4 వేల ఆర్థిక సాయం అందజేశారు.పరామర్శించిన వారిలో మాజీ ఉపసర్పంచ్ తగరం కురుమయ్య, తగరం డ్రైవర్ కురుమయ్య, తగరం గోపాల్, దేవరపోగు శివప్రసాద్‌వర్మ తదితరులు ఉన్నారు.

